RNI NO. TELTEL/2022/83470
●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :248 | సోమవారం 26 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## సాగుకు మహిళా సంఘాల దన్ను!

రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.

బ్యాంకు రుణాలపై సెర్ప్ అధ్యయనం

వ్యవసాయం, అనుబంధ రంగాలకే అధిక ప్రాధాన్యం



2లో



2లో

## కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించొద్దు!

ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ నాయకులెవరూ తొందరపడి స్పందించవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ముఖ్య నాయకులకు అంతర్గతంగా సమాచారమిచ్చినట్లు తెలిసింది.

భారాస నాయకులకు కేటీఆర్ అంతర్గత సమాచారం

కేసీఆర్‌తో భేటీ..

వివిధ అంశాలపై చర్చ

రాజకీయ పరిణామాలు, కాళేశ్వరం కమిషన్ నోటీసులపైనా..

తెలంగాణలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నా పదవులు తక్కువగా వచ్చాయని, మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందువల్ల మాదిగలకు మంత్రి పదవులు దక్కాలని వారు విన్నవించినట్లు తెలుస్తోంది.



## త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించనున్న

# అధిష్ఠానం

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) రాష్ట్ర కార్యవర్గానికి తుదిరూపు ఇస్తున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ అధిష్ఠానం జాబితా ప్రకటించనుందని తాజా సమాచారం.

రెండు రోజుల పర్యటన నిమిత్తం దిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి హాజరైన అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిని కలిశారు. ఆదివారం రాత్రి వరకూ దిల్లీలోని అధికార నివాసంలోనే ఉన్నారు. రాష్ట్రానికి చెందిన పార్టీ ఎంపీలతో ఇష్టాగోష్ఠిగా సమావేశమయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ తిరిగి వెళ్లాల్సి ఉండగా..

### కేసీ వేణుగోపాల్‌తో సీఎం, పీసీసీ అధ్యక్షుడి చర్చలు
### మంత్రివర్గ విస్తరణపైనా సమాలోచనలు నేడు మరోసారి భేటీ

హైదరాబాద్:ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) రాష్ట్ర కార్యవర్గానికి తుదిరూపు ఇస్తున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ అధిష్ఠానం జాబితా ప్రకటించనుందని తాజా సమాచారం. పీసీసీ కార్యవర్గంతో పాటు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం రాత్రి చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం ఖరారులో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని వారు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులు ఆశిస్తున్న ముఖ్య నేతల గురించి చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే ఏయే సామాజిక వర్గాలకు పదవులు ఇవ్వాలనే అంశాన్ని సీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. వర్కింగ్ ప్రెసిడెంట్లలో ఎమ్మెల్యే, ఎంపీ!పీసీసీ కార్యవర్గంలో తొలుత వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నలుగురు లేదా ఐదుగురికి అవకాశమివ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. వీరిలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఉండవచ్చని తెలుస్తోంది. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కేటాయించే అవకాశముంది. ఎంపీల్లో బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. తనకు ఏ పదవి ఇచ్చినా అంకితభావంతో పనిచేస్తానని బలరాం నాయక్ 'ఈనాడు'కు తెలిపారు. మంత్రి పదవులకు ఎక్కువ మంది పోటీపడుతుండటంతో అందులో సర్దుబాటు చేయలేని ఎమ్మెల్యేకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడంపై చర్చలు సాగుతున్నాయి. జిల్లాలవారీగా 2017 నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ కోసం పనిచేసిన ముఖ్యనేతల పేర్లు, వారి వివరాలను ఇప్పటికే ఏఐసీసీ సేకరించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుంది. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే అంశంపై అధిష్ఠానానికి ఇప్పటికే స్పష్టత ఉందని సీనియర్ నేతలు తెలిపారు. ఒక్కో పదవికి ముగ్గురి పేర్లను పీసీసీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఏ ఒక్క సామాజికవర్గానికి రెండు పదవులు ఇవ్వకూడదనే విధానం అనుసరించనున్నారు. ఉదాహరణకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి ఇవ్వరు. మంత్రి పదవులకు పోటాపోటీ..

మంత్రి పదవులకు ఒకే సామాజికవర్గానికి చెందిన పలువురు పోటీపడుతుండటంతో ఆ విషయంలో ఏం చేయాలనే దానిపై పార్టీ పరిశీలిస్తోంది. తెలంగాణలో

మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నా పదవులు తక్కువగా వచ్చాయని, మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## బనకచర్లపై రేవంత్ నోరుమెదపరెందుకు?

200 టీఎంసీల గోదావరి జలాలు తరలించేందుకు ఏపీ కుట్రలు

ఎలాంటి అనుమతుల్లేకుండానే పనులు

దీనిపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయాలి

భాజపా కేంద్ర మంత్రులకు తెలంగాణ ప్రయోజనాలు పట్టవా?

మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం





బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీల గోదావరి జలాలను తరలించుకుపోయే కుట్ర చేస్తోందని.. ఇది తెలంగాణకు తీవ్రనష్టం చేయబోతోందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు.

హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీల గోదావరి జలాలను తరలించుకుపోయే కుట్ర చేస్తోందని.. ఇది తెలంగాణకు తీవ్రనష్టం చేయబోతోందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కొత్తది కాదా? విభజన చట్టం ప్రకారం.. కేఆర్ఎంబీ లేదా జీఆర్ఎంబీ అనుమతి తీసుకోవాలి. ఆయా పరీవాహక రాష్ట్రాలు ఒప్పుకోవాలి. ఎపెక్స్ కౌన్సిల్ అనుమతి పొందాలి. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ), పర్యావరణ అనుమతులు తీసుకోవాలి. ఇవేవీ లేకుండా.. నిబంధనలు ఉల్లంఘించి.. ఏపీ ప్రభుత్వం రాత్రికి రాత్రి పనులు చేసే ప్రయత్నం చేస్తోంది. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోరు మెదపడం లేదు. రాష్ట్రం నుంచి కేంద్రంలో ఇద్దరు భాజపా మంత్రులున్నారు. వారికి తెలంగాణ ప్రయోజనాలు పట్టవా?" అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలి

"ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ జలవనరుల్లో తెలంగాణకు అన్యాయం జరిగింది. నేడూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ద్రోహం జరుగుతోంది. నాడు ఇదే చంద్రబాబు.. తెలంగాణ ప్రాజెక్టులను రద్దు చేయాలని, అనుమతులు ఇవ్వొద్దని, కాళేశ్వరాన్ని అడ్డుకునేందుకు లేఖలు ఎందుకు రాశారు? అయినా.. కాళేశ్వరం కొత్తది కాదు.. ప్రాణహితకు కొనసాగింపు అని వాస్తవం చెప్పి కేంద్రం నుంచి అనుమతి సాధించాం. రాష్ట్రానికి నిధుల కేటాయింపు, అనుమతుల విషయంలో అన్యాయం జరుగుతుందని గత అసెంబ్లీ సమావేశాల్లో చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. మరి ఇప్పుడెందుకు నీతిఆయోగ్ మీటింగ్‌కు వెళ్లారు? అక్కడ కనీసం బనకచర్లపై మాట్లాడలేదు. గోదావరి జలాలపై ఏపీ కుట్ర చేస్తోంది. గోదావరి ట్రైబ్యునల్ వచ్చేలోపే.. బనకచర్ల నిర్మించి.. ప్రజాధనం వృథా కాకూడదు కాబట్టి.. 200 టీఎంసీలు కేటాయించాలని ఒత్తిడి చేసేలా.. పథకం ప్రకారం ఏపీ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపట్టింది. ఇవన్నీ తెలిసి కూడా తెలంగాణ సీఎం, నీటి పారుదల మంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారు? వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం పెట్టి, బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ వ్యతిరేకిస్తుందని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. ఈ విషయంపై సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేయాలి.కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లండిరాష్ట్రంలో 8 మంది చొప్పున కాంగ్రెస్, భాజపాల ఎంపీలు గెలిచి ఏం లాభం? కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉండి ఏం చేస్తున్నారు? కేంద్ర క్యాబినెట్‌లో ఈ విషయం ప్రస్తావించరా? పైగా బనకచర్ల ప్రాజెక్టుకు 50% నిధులను కేంద్రం గ్రాంటుగా ఇస్తుందట.. మరో 50% నిధులను ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రుణం తీసుకునే వెసులుబాటు కల్పిస్తారట! నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతుంటే నిధులెలా ఇస్తారు? పోలవరం ద్వారా 80 టీఎంసీల నీళ్లను కృష్ణాకు తరలిస్తే.. తెలంగాణకు 45, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీలు కేటాయించాలని గోదావరి ట్రైబ్యునల్ ఒక అవార్డు ఇచ్చింది. ఏపీ వాళ్లు పట్టిసీమ పెట్టి నీళ్లు మళ్లించారని.. కర్ణాటక, మహారాష్ట్ర కోరడంతో అవార్డు ప్రకారం వాటికి నీటి కేటాయింపులకు సీడబ్ల్యూసీ అనుమతించింది.

## ఉక్రెయిన్‌పై అతి పెద్ద గగనతల దాడి

కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది.



2లో





## ఆ రాష్ట్రాల అనుభవాలు వింటుంటే అద్భుతంగా ఉంది: ప్రధాని మోదీ ట్వీట్



2లో

ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో దిల్లీలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే జైలుకే..!

**- ఎస్ఐ జి.రవి కుమార్**

**రామసముద్రం,మే 25,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రం లో వాహనాలు తనిఖీ నిర్వహిం చారు. ఆదివారం వాహనా లను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ



పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రవికుమార్ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపి పట్టు బడితే ఎంతటి వారినైన ఉపేక్షించమన్నారు. వాహనాలు తనిఖీలో పాల్గొన్నా ఎస్సై జి. రవికుమార్,సిబ్బంది పాల్గొన్నారు .

# కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించొద్దు!

హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ నాయకులెవరూ తొందరపడి స్పందించవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ముఖ్య నాయకులకు అంతర్గతంగా సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఎర్రవల్లిలోని నివాసంలో భారాస అధినేత కేసీఆర్‌తో ఆదివారం కేటీఆర్ భేటీ అయ్యారు. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ బయటకు వచ్చిన విషయం తెలిసిందే. దానిపై ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దయ్యాలున్నాయని, భారాసలో కోవర్టులను దూరం పెట్టాలని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్, కేటీఆర్‌ల భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీలో అంతర్గత విభేదాలున్నాయంటూ జరుగుతున్న ప్రచారం, విమర్శలపై వారు చర్చించినట్లు సమాచారం. కవిత రాసిన లేఖ, అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చిన తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ఈ తరహా ప్రచారానికి, విమర్శలకు, పార్టీలో వ్యక్తమయ్యే భిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని, ఈ విషయాలపై ఎక్కువగా చర్చిస్తే.. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో అనవసరమైన గందరగోళం నెలకొనే అవకాశాలున్నాయని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. పార్టీలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన అంశాలు ఇప్పటికే బహిర్గతమయ్యాయని, జరిగిన పరిణామాల పట్ల పార్టీ నాయకులెవరూ బహిరంగ వేదికలపై, టీవీల చర్చల్లో మాట్లాడొద్దని ఆయన సూచించినట్లు తెలిసింది. కేసీఆర్‌తో సమావేశం అనంతరం కేటీఆర్ తనకు సన్నిహితులైన నాయకులతో ఇదే విషయం చెప్పినట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో కవిత అనుకూలురు చేస్తున్న ప్రచారంపైనా కేసీఆర్, కేటీఆర్‌లు చర్చించినట్లు తెలిసింది.

కాళేశ్వరం కమిషన్ నోటీసులపై న్యాయనిపుణులతో సంప్రదింపులు

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన పార్టీ రజతోత్సవ సభ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, వాటిపై భారాస స్పందిస్తున్న తీరుపై కేసీఆర్, కేటీఆర్‌లు చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై ఎలా స్పందించాలనే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. కమిషన్‌ను కలిసి నేరుగా సమాధానం ఇవ్వాలా? లేదా రాతపూర్వకంగా ఇవ్వాలా? అసలు ఇవ్వాలా? వద్దా? తదితర అంశాలపై న్యాయనిపుణులతో సంప్రదించి నిర్ణయం తీసుకోనున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారాస తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేటీఆర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. రాబోయే రోజుల్లో పార్టీపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యాచరణ, జూన్ రెండో వారంలో పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు తదితరాలూ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి, సభ్యత్వ నమోదుకు సంబంధించి మార్గదర్శకాలు ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. డిజిటల్ సభ్యత్వ నమోదుకు ఏర్పాట్లు, అందుకు రూపొందించిన యాప్‌నకు సంబంధించిన వివరాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు సమాచారం. పార్టీని బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కేటీఆర్‌కు ఆయన సూచించినట్లు తెలిసింది.

28న అమెరికాకు కేటీఆర్

అమెరికాలోని డాలస్‌లో జూన్ 1న జరిగే పార్టీ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు ఈ నెల 28న కేటీఆర్ బయలుదేరి వెళ్లనున్నారు. డాలస్ సభలో ప్రసంగించాల్సిన అంశాలపై కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు సమాచారం. ప్రవాస తెలంగాణవాసులతో జరపాల్సిన భేటీలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ భవన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే బాధ్యతను మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారికి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

# సాగుకు మహిళా సంఘాల దన్ను!



హైదరాబాద్: రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుంటున్న మహిళా సంఘాలు వ్యవసాయం, వాటి ఆధారిత పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తున్నాయని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధ్యయనంలో వెల్లడైంది. ఆ అధ్యయనం ప్రకారం మొత్తం రుణాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు వినియోగ వాటా 73.65 శాతంగా ఉంది. బ్యాంకులు 2024-25లో 2,13,948 మహిళా సంఘాలకు రూ.20,019 కోట్ల రుణాన్ని అందించాయి. ఆ రుణాలను మహిళా సంఘాలు వేటి కోసం? ఎలా వెచ్చించాయి? అన్న అంశాలపై సెర్ప్ రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. మహిళా సంఘాల సభ్యురాళ్లు తీసుకున్న మొత్తం రుణంలో 38.49 శాతాన్ని వ్యవసాయ అవసరాల కోసం వినియోగించారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, యంత్ర పరికరాల కొనుగోళ్లు, కూలీ ఖర్చులు, పంటల శుద్ధి, నిల్వ, పిండిపదార్థాలు, పచ్చళ్లు, ఆయిల్ మిల్లులు, చిరుధాన్యాల ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు వాడారు. మరో 35.16 శాతాన్ని వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, మత్స్య పరిశ్రమలు, గొర్రెలు, మేకల కొనుగోళ్లకు, వాటికి సంబంధించిన ఉత్పత్తుల తయారీ, వ్యాపారాలకు వెచ్చించారు. ఆ రుణంతో డెయిరీ యూనిట్లు, చికెన్ షాపులను నిర్వహించడంతోపాటు చేపలు, కోళ్లు, గొర్రెల పెంపకాన్ని చేపట్టారు.12.59 శాతం రుణాలను టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీపార్లర్లు తదితర చిన్నతరహా వ్యాపారాలకు వెచ్చించారు.

మరో 9.23 శాతం రుణాలను కేటరింగ్, టెంట్‌హౌస్ తదితర వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టారుమిగిలిన రుణాలను వ్యవసాయేతర ఉత్పత్తుల పరిశ్రమల స్థాపన, ఇతర అవసరాలకు వెచ్చించారు.

# ఉత్తమ పాలన విధానాలతోనే వికసిత భారత్

దిల్లీ: దేశంలో ఎన్డీయే కూటమి పాలిత రాష్ట్రాలు ఉత్తమ పాలన విధానాలను ఆచరించి, వికసిత భారత్ లక్ష్యాలు సాకారమయ్యేందుకు దోహదపడాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఆదివారం దిల్లీలో నిర్వహించిన ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కూటమి పక్షాలు ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ అభ్యాసాలపై చర్చకు సమావేశంలో ఎక్కువ సమయం కేటాయించారు. ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు సహా సీఎంలు తమతమ రాష్ట్రాల్లో చేపట్టిన ఉత్తమ పాలన విధానాలు, ప్రభావవంతమైన కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు. వీటిని అధ్యయనం చేసి, ఇతర చోట్ల కూడా అమలు చేసేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఎన్డీయే రాష్ట్రాలు సమన్వయంతో చేసే ప్రయత్నాలు.. వికసిత భారత్ లక్ష్యాలను సత్వరం చేరుకునేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాలవారిని అభివృద్ధిపరమైన ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చేందుకు కులగణన ఓ ముందడుగు అవుతుందని, అయితే తమ ప్రభుత్వం కుల రాజకీయాలను నమ్మబోదని చెప్పారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి మాత్రం ప్రాధాన్యమిస్తామన్నారు. "రక్షణరంగంలో దేశం సాధించిన స్వయం సమృద్ధికి ఆపరేషన్ సిందూర్ విజయం ఒక తార్కాణం. ఇలాంటి అంశాలపై మాట్లాడేటప్పుడు ఎక్కడా హద్దు మీరవద్దు. ఈ ఆపరేషన్లో సైనిక బలగాలు ఎంతో ధైర్యసాహసాలతో పరాక్రమాన్ని ప్రదర్శించాయి. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను వేగంగా తీర్చిదిద్దడం, శక్తిమంతమైన.. స్వయం సమృద్ధ దేశంగా తయారు చేయడం మన లక్ష్యం" అని మోదీ



చెప్పారు.

ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ఆపరేషన్ సిందూర్

'ఆపరేషన్ సిందూర్' వల్ల భారతీయుల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడించిందని పేర్కొంటూ ఈ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఉగ్రవాదులకు బుద్ధిచెప్పడంలో ప్రధాని మోదీ సాహసోపేత నాయకత్వాన్ని కనపరిచారని కొనియాడింది. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ ఈ మేరకు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందింది. సైనిక దళాలకు మోదీ అన్నివేళలా మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొంది. ఉగ్రవాదులకు, వారి ప్రాయోజకులకు భారత సైన్యం దీటైన సమాధానం ఇచ్చిందని కొనియాడింది. సమావేశంలో ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జె.పి.నడ్డా తదితరులు పాల్గొన్నారు. కుప్పంలో నూతన గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సమావేశానికి రాలేకపోయారు. ఆయన మినహా 20 మంది సీఎంలు, 18 మంది డిప్యూటీ సీఎంలు హాజరయ్యారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి సమావేశం నివాళు లర్పించింది. దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ మరో తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది. పాల్గొన్న ముఖ్యమంత్రుల్లో హిమంత బిశ్వశర్మ (అస్సాం), యోగి ఆదిత్యనాథ్ (యూపీ), రేఖా గుప్తా (దిల్లీ), దేవేంద్ర ఫడణవీస్ (మహారాష్ట్ర), నీతీశ్ కుమార్ (బిహార్), భజన్‌లాల్ శర్మ (రాజస్థాన్), నెఫ్యూ రియో (నాగాలాండ్), కాన్రాడ్ సంగ్మా (మేఘాలయ), మాణిక్ సాహా (త్రిపుర), పెమా ఖండూ (అరుణాచల్‌ప్రదేశ్), మోహన్‌చరణ మాఝి (ఒడిశా), నాయబ్ సింగ్ సైనీ (హరియాణా), పుష్కర్ సింగ్ ధామీ (ఉత్తరాఖండ్), ప్రమోద్ సావంత్ (గోవా), మోహన్ యాదవ్ (మధ్యప్రదేశ్), భూపేంద్ర పటేల్ (గుజరాత్) తదితరులు ఉన్నారు.ఆ అనుభవాలు వినడం అద్భుతంగా ఉంది: మోదీ

సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సీఎంలతో కలిసి తీసుకున్న ఫొటోను, చర్చించిన అంశాల

సారాంశాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించాం. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, పరిపాలన వ్యవస్థల్ని బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, విభిన్న రంగాల్లో ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు ప్రదర్శించాయి. ఈ అనుభవాలను వినడం చాలా అద్భుతంగా ఉంది" అని తెలిపారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, యువత సాధికారత, వ్యవసాయం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో బలమైన వ్యవస్థను నిర్మించడంపై ఈ సమావేశంలో మాట్లాడినట్లు పేర్కొన్నారు.

## ఆ రాష్ట్రాల అనుభవాలు వింటుంటే అద్భుతంగా ఉంది: ప్రధాని మోదీ ట్వీట్

దిల్లీ: ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో దిల్లీలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ(%ూవీ వీశీఃఱ%) ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసిన ఆయన ఈ కీలక భేటీలో చర్చించిన అంశాల సారాంశాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "దిల్లీలో ఎన్డీయే సీఎంల కాంక్లేవ్‌లో పాల్గొన్నా. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించాం. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లను బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, తదితర విభిన్న రంగాల్లో చేపడుతున్న ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు ప్రదర్శించాయి. ఈ అనుభవాలను వినడం చాలా అద్భుతంగా ఉంది" అన్నారు.

కుమారుడిని పార్టీ నుంచి బహిష్కరించిన లాలూ

దేశాభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన కీలక ఆవశ్యకతను గుర్తు చేసిన ప్రధాని.. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. ఈ భేటీలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, యువత సాధికారత, వ్యవసాయం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో బలమైన వ్యవస్థను నిర్మించడంపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

ఉత్తమ పాలనా పద్ధతులు అవలంబించండి: ప్రధాని సూచన

తమ ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన దేశంలో వెనుకబడిన, అణగారిన వర్గాలను అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు ఓ కీలక అడుగు అని ప్రధాని మోదీ(%ూవీ వీశీఃఱ%) అన్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సిందూర్' విజయం దేశం స్వావలంబన దిశగా సాధించిన విజయాలను పునరుద్ఘాటించిందని, ఇది దేశీయ రక్షణ సాంకేతికత కచ్చితత్వాన్ని చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉత్తమ పాలనా పద్ధతులను అవలంబించాలని ప్రధాని సూచించారు.ఈ భేటీ అనంతరం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. 'ఎన్డీయే కూటమి కుల రాజకీయాలను నమ్మదు.. కానీ, కుల గణన వివిధ రంగాలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుంది' అని పేర్కొన్నారు. ఈ భేటీలో సాయుధ బలగాల ధైర్యసాహసాలను, ప్రధాని మోదీ నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ నేతలంతా తీర్మానం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానాన్ని రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, శివసేన నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ప్రతిపాదించగా.. కులగణనపై తీర్మానాన్ని హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ ప్రతిపాదించారు. ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. మోదీ సాయుధ బలగాలకు మద్దతు ఇచ్చారంటూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదులు, వారికి మద్దతు తెలిపేవారికి తగిన సమాధానమని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పించారు.

# ఉక్రెయిన్‌పై అతి పెద్ద గగనతల దాడి

కీవ్: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా 69 క్షిపణులు, 298 డ్రోన్లను ప్రయోగించినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ బాంబు మోతలతో దద్దరిల్లింది. రష్యా దాడిలో ఉక్రెయిన్‌లో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. 60 మందికిపైగా గాయపడ్డారు. 80 నివాస భవనాలు సైతం ధ్వంసమయ్యాయి. దాదాపు 27 చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లను ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించింది. రష్యా దాడులకు భయపడి వందలాది ఉక్రెయిన్ పౌరులు అండర్‌గ్రౌండ్ మెట్రో స్టేషన్లలోకి వెళ్లి తలదాచుకున్నారు. అమెరికా మౌనం వీడాలి!ఉక్రెయిన్‌లో 30 నగరాలు, గ్రామాలను రష్యా క్షిపణులు తాకినట్లు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. రష్యా యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్‌ను మరింత ఉత్సాహపర్చినట్లు అవుతుందని అన్నారు. యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా ఆదివారం ఉక్రెయిన్, రష్యాలు 303 మందిని మార్పిడి చేసుకున్నాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మిర్యాలగూడ, మే 25, మన సాక్షి**

వేములపల్లి మండలంలోని సల్కునూర్ క్రాస్ రోడ్డు వద్ద మహర్షి విద్యా మందిర్ పాఠశాలలో 1997- 98 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 27 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, హైమద్ అలీ, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాసచారి, శ్రీనివాస్, జానకిరామ్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దిలీప్ నాగరాజు, నగేష్, నిరంజన్ రెడ్డి, సంజీవరెడ్డి, చరణ్, శ్రీనివాస్, గిరిబాబు, శ్రీధర్, రమేష్ నాయక్, జలంధర్ నాయక్, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, వినయ్, పురుషోత్తం, మహేశ్వర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, వెంకన్న, రామ్ రెడ్డి, విజయ్ రజిత, నాగలక్ష్మి, ధనలక్ష్మి, శిరీష, రమాదేవి, సునీత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అవతారం విచిత్రం.. ఆశయం సామాజిక చైతన్యం

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న రాచకొండ ప్రభాకర్... నల్ల రంగు దుస్తులు, వాటిపై పుర్రె బొమ్మ, నెత్తిన టోపీ, నల్లటి కళ్లజోడు, చేతిలో మైకు పట్టుకుని.. ఎక్కడ జనం రద్దీ ఉన్నా అక్కడ ప్రత్యక్షం అవుతారు. యువత మాదకద్రవ్యాలకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, మత్తును దరిచేరనివ్వొద్దని ప్రచారం చేస్తారు. "నా బాల్యమిత్రుడు ధూమపానానికి బానిసై అనారోగ్యం బారిన పడి మృతి చెందాడు. మత్తు పదార్థాలతో నిత్యం ఏదో చోట ప్రమాదాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. వాటి నిర్మూలనకు జనచైతన్యమే మార్గమని భావించి ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించుకుని ఈ అవతారమెత్తా. జనం గుమిగూడే ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేస్తున్నా. ఇలా వంద వరకు ప్రదర్శనలు నిర్వహించా" అని తెలిపారు. మాదకద్రవ్యాలతో నష్టాల గురించి గోరంట్లలో ఉపాధిహామీ కూలీలకు వివరిస్తున్న రాచకొండ ప్రభాకర్‌ను చిత్రంలో చూడవచ్చు.

**సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న రాచకొండ ప్రభాకర్... నల్ల రంగు దుస్తులు, వాటిపై పుర్రె బొమ్మ, నెత్తిన టోపీ, నల్లటి కళ్లజోడు, చేతిలో మైకు పట్టుకుని.. ఎక్కడ జనం రద్దీ ఉన్నా అక్కడ ప్రత్యక్షం అవుతారు.**

# తెలుగు ఉపాధ్యాయుడికి విశిష్ట సత్కారం

**ధర్మారం,మే 25,మన సాక్షి:**



బాలసాహిత్య వికాసం కోసం విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థులు పలు రచనలు చేసేలా ప్రోత్సహిస్తున్న నర్సింహుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ ,కు అరుదైన గౌరవం దక్కింది. పిల్లలచే రచనలు చేయించడమే కాకుండా వారు రాసిన రచనలను పుస్తకాల రూపంలో తీసుకువస్తూ, వారికి తెలుగుభాషా సాహిత్యం పట్ల అభిరుచిని కలిగించిన భాస్కర్ ఇప్పటివరకు విద్యార్థులు రాసిన పన్నెండు పుస్తకాలను ముద్రించాడు. బాల సాహిత్యంలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా తెలంగాణ సారస్వత పరిషత్ 82వ స్థాపన దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరబాద్ లో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో భాస్కర్ ను ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, శాంతా వసంతా ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా దక్షిణ ప్రాంతీయ అధికారి డా.పత్తిపాక మోహన్, నిర్వాహకులు గరిపెల్లి అశోక్, కూకట్ల తిరుపతి, యువశ్రీ మురళి మరియు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన బాలసాహితీవేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల పిలుపు

**నేలకొండపల్లి, మే 25,మన సాక్షి:**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 9న జాతీయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం సిఐటియు నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 20న చేపట్టిన సార్వత్రిక సమ్మె అనువార్య కారణాల వల్ల వాయిదా వేసి జూన్ 9న జరిపేందుకు జాతీయ కార్మిక సంఘాలు నిర్ణయించాయని వారు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. అనేక ఏళ్లపాటు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మార్పు చేసి బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో 12 గంటల పని పని విధానాన్ని కొనసాగిస్తుందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు యూనియన్లు పెట్టుకునే చట్టాలను కల్పించాలని వారు కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, భీమా సౌకర్యాలు, 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి 5 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపునకు వ్యతిరేకంగా, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు కట్టెకోల వెంకన్న, గంజికుంట్ల వెంకటయ్య, పొట్టపింజర స్టాలిన్, పెద్దపాక మల్లేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వర్లు(స్వామి), సామల మల్లికార్జునరావు, లక్ష్మయ్య, కె.వి చారి, సైదమ్మ, తిరపారావు, డి నాగేశ్వరరావు, కొలికపొంగు లక్ష్మయ్యపాల్గొన్నారు.

# 30న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

**నేలకొండపల్లి, మే 25,మన సాక్షి:**



ఈనెల 30న ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పెదపాక మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పనికి రోజుకు 600 కూలి ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పాటు పని కల్పించాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని పనిచేసే భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, కొడవలి, గొడ్డలి లాంటి వస్తువులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడిలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,సిఐటియు జిల్లా నాయకులు

పగిడికత్తుల నాగేశ్వరరావు తమ సంఘాల తరపున వ్యవసాయ కార్మిక సంఘానికి కూలీలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసేందుకు కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొంటామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు (స్వామి), బొడ్డు ఆంజనేయులు, ఎడవల్లి సైదమ్మ, తాళ్లపల్లి బేబీరాణి, తాళ్లపల్లి రమాదేవి, గంజికుంట్ల వెంకటయ్య, ధీరావత్ నాగేశ్వరరావు, కొలికిపొంగు వెంకటనర్సు, కోలీకపొంగు లక్ష్మణ్, పొట్టపింజర పుల్లయ్య, తిరుపతి రావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**నారాయణపేట టౌన్,మే 25,మన సాక్షి:**



నారాయణపేట లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాము ఖిగా నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట మండలం కోటకొండలోని తన నివాసంలో వికారాబాద్ జిల్లా ఇంఛార్జి నారాయణపేట జిల్లా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు స్థానిక బిజెపి నాయకులతో కలిసి టివిలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రతి నెలకొక సారి ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు. ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే టీఆర్ఆర్ రాక

**కుల్కచర్ల, మే 25, మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయుటకు వస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు ముదిరాజ్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,జిల్లా నాయకులు, మండల నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున సమయం మధ్యాహ్నం 2 గంటలకు కుల్కచర్ల రైతు వేదిక దగ్గరికి రావలసిందిగా కోరారు.

# కొత్తచెరువును మరమ్మత్తులు చేపట్టాలని వినతి

**జగిత్యాల,మే 25,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా మాల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో గల కొత్త చెరువును మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ , ఎంపి అరవింద్ ధర్మపురి అలాగే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కు మండల తాసిల్దార్ కు గ్రామానికి చెందిన ఎన్నారై నాయకులు గెల్లే మల్లేష్ యాదవ్ సోషల్ మీడియా ద్వారా లేఖ రాశారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట పూర్తిగా తెగి పోవడంతో నీరు వృధా పోవడంతో గ్రామస్తులకు తాగునీరు సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించి చెరువును మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

# చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం కేంద్రం కృషి

**నేలకొండపల్లి,మే 25,మన సాక్షి:**



చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెంలో ఆదివారం పీఎం విశ్వకర్మ పథకం కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. చేతి వృత్తిదారులకు గుర్తింపును ఇచ్చి... వారికి ప్రత్యేకంగా కిట్లును అందించిన ఘనత బీజేపీకి దక్కుతుందని అన్నారు. కేంద్రం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్రం అనేక,పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కేంద్రం అందించే పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక -సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని స్థానాలలో పోటీ చేసి విజయడంకా మోగించేందుకు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలే పార్టీ గెలుపుకు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యాక్షుడు కొండ హర్షవర్ధన్. కాళంగి వెంకటేశ్వర్లు,పోతనబోయిన శేషు, సూరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవదశాలలను మూసివేయాలి

**నారాయణపేట టౌన్,మే 25,మన సాక్షి:**



గోరక్ష చట్టాలు అమలు చేయాలని కోరుతూ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో నారాయణపేట ఎస్ఐ అందే వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు మాట్లాడుతూ అక్రమంలో ఉన్న గోచార భూములను విముక్తి చేయాలన్నారు. గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోశాలలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలనీ కోరారు. బక్రీద్ సందర్భంగా గో రక్షకులు ఆవులను పట్టుకొని పోలీసులకు తెలియజేసే విధంగా గోరక్షకులకు గుర్తింపు పత్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ప్రధాన నగరాలు పట్టణాల శివారులలో ప్రత్యేకంగా పోలీస్ చెక్పోస్టులను ఏర్పాటు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుల్కచర్ల, మే 25, మన సాక్షి:**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన కిన్నెర రాములమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ విషయాన్ని పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారు అందుబాటులో లేనందున డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బొలుసాని భీంరెడ్డి ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సాయం కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల భీమయ్య, జిల్లెల్ల చంద్రయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమలింగం,సోషల్ మీడియా కన్వీనర్ పి భాస్కర్, పి.యాదయ్య, చిట్టెల మైసయ్య కిన్నెరి రాజు,కాకి శివ,కిన్నెర శీను, కిన్నెరి సాయన్న, పడగల్ల నరసింహులు, కిన్నెర పెద్ద కృష్ణయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మాన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**కుల్కచర్ల, మే 25,మన సాక్షి:**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారంలోని 117వ,బూత్ అధ్యక్షులు పెరుమల్ల మొగులయ్య నివాసంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశం మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించడం జరిగింది. పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో పహాల్గం గ్రామంలో ఉగ్రవాదుల చేతులలో భారత అమాయక ప్రజలు బలికవడం జరిగిన విషయం అనంతరం ఆపరేషన్ సింధూర్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరల పై భారత సైనికులు ఉక్కు పాదం మోపి ఉగ్రవాదులు మూటను భూస్థాపితం చేయడం జరిగింది. అలాగే భారత జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడాల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్, మండల ప్రధాన కార్యదర్శి పేరుమల్ల వెంకటేష్, బిజెపి నాయకులు బాయికాడ వెంకటేష్, మిద్దె హనుమంతు, వేపూరి గోపాల్, జోగు హనుమయ్య, మైపాల్ రెడ్డి, అశోక్, అంజిలయ్య, శ్రీకాంత్, మల్లేష్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యుగమానోత్సవం వాల్ పోస్టర్ విడుదల



**నారాయణపేట టౌన్,మే 25,మన సాక్షి:**

మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నూతన అధ్యక్షులు ముక్తా శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 16న పాలమూరు వాసవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉజ్జయిని, కాశి, శ్రీశైల క్షేత్ర ఆది జగద్గురులు హాజరవుతున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు. అంతకుముందు వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సమాజం సభ్యులు అవుటి రవికుమార్, మల్లికార్జున్, నాగభూషణం, గందే రవికాంత్, రఘుబాబు, అరకంచి రవికుమార్, రాజేష్ కుమార్, సులిగెం సురేష్, శివకుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

# చిన్నారిని హతమార్చిన మానవ మృగాన్ని ఉరితీయాలి..!

**రామసముద్రం,మే 25,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా ఉమ్మడి చిత్తూరు జిల్లా,పలమనేరు పట్టణంలోని కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఛైర్మన్,నేషనల్ ప్రెసిడెంట్ మాదేష్ మాట్లాడుతూ రెండు రోజులు క్రితం కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల అభం శుభం తెలియని చిన్నారిని అరటిపండు ఇస్తానని ఆశ చూపించి

మానవ మృగం రహంతుల్లా కబీర్ చిన్నారిపై లైంగికదాడి చేసి చిన్నారిని బండరాయితో కొట్టి హత మార్చాడు చిన్నారి మృతదేహాన్ని ముళ్ళపొదల్లో పారేసి ఏమి తెలియనట్టు అమాయకంగా నటిస్తూ ఉన్నాడు. చిన్నారి తల్లిదండ్రులు ప్రొద్దుటూరు పట్టణంలో నివాసం ఉంటున్నారు. బందువుల పెళ్ళికి కంబాలదిన్నె వచ్చి తల్లిదండ్రులు పెళ్ళిలో ఉండగా నిందితుడు చిన్నారిని తీసుకెళ్ళి ఇంత ఘోరం చేశాడు. ఇంతా ఘోరానికి పాల్పడిన మానవమృగాన్ని ఉరిశిక్ష వేయాలని ఆయన అన్నారు. చిన్నారి తల్లిదండ్రులకు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సలీమ్ బాషా, శివకుమార్,రిజ్వాన్ బాషా, శివశంకర్, జిక్రియ, మహబూబ్ బాషా,జయశంకర్, అనిల్,ఫయాజ్ ఉమెన్ వింగ్ యమ్.ఎ.సల్మా టీమ్ సభ్యులు పాల్గొన్నారు .

## సమాజం మార్పుకు చదువే మూలం

నారాయణపేట టౌన్,మే 26,మన సాక్షి:



ముదిరాజ్ ఎంప్లాయిస్,ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నారాయణపేట జిల్లా నాయకత్వం ముదిరాజ్ విద్యార్థులకు చదవు పై సహకారం , ప్రొత్సహం ఇవ్వాల్సిన అవసరం ఉందని దృష్టిలో ఉంచుకొని నారాయణపేట జిల్లాలో స్వచ్ఛందంగా మోపా నాయకత్వం ముందుకు వచ్చినందుకు నారాయణపేట ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, పట్టణం అధ్యక్షుడు భాపన్ వెంకటయ్య లు ఆదివారం సాయి విజయ్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు.ఈ అవకాశం ప్రతి ముదిరాజ్ వినియోగించు కోవాలని,మీకు తెలిసిన ప్రతి ముదిరాజ్ విద్యార్థులకు చేరవేయండి.ప్రస్తుతం 9వ తరగతి,10 వ తరగతి, ఇంటర్ చదివే ప్రతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లాలోని 10 వ తరగతిలో 500 కు పై మార్కులు తెచ్చుకున్న ప్రతి ముదిరాజ్ విద్యార్థికి మెమోంటొ మరియు ప్రశంస పత్రం తో సన్మానం చేస్తారన్నారు.జిల్లాలోని ఇంటర్ చదివే విద్యార్థులు మొదటి సంవత్సరంలో 400పై మార్కులు సాధించిన ముదిరాజ్ విద్యార్థుల వారికి, ద్వితీయ సంవత్సరంలో 900 పై మార్కులు సాధించిన ముదిరాజ్ విద్యార్థుల వారికి మెమోంటొ , ప్రశంసా పత్రంతో సన్మానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి, విశిష్ట అతిథిలుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాష్ట్ర ముదిరాజ్ కమీషన్ ఛైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ , అందే బాబయ్యా ముదిరాజ్, ప్రోపేషర్ పెబ్బేటి మల్లికార్జున్, మోపా ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన మన ముదిరాజ్ కులం ముందుకు తీసుకోని వెళ్ళుటకు విద్యా మొదటిది , విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి మార్గంలో అడుగులు వేయగలిగేలా ఏర్పాటు చేసుకుందామని,ఇంతటి మంచి కార్యక్రమంతో ముదిరాజ్ ఎంప్లాయిస్,ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ, నారాయణపేట జిల్లా వారు ముందుకు రావడం ఎంతో అభినందనీయం వారు తలపెట్టిన కార్యాన్ని ప్రతి ముదిరాజ్ సహకారించి , ఈ సమాచారం ప్రతి ముదిరాజ్ కు చేరవేర్చి కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేద్దామన్నారు.మును ముందు ముదిరాజ్ పెదా విద్యార్థులకు ముదిరాజ్ కుల సంఘం చదివించే దిశగా అడుగులు వేద్దామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుసరాఫ్ నాగరాజ్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు బి. (మిర్చి) వెంకటయ్య, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడుఎ. కాంత్ కుమార్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, పట్టణ ముదిరాజ్ యువత అధ్యక్షుడు అప్పిరెడ్డిపల్లి రాము, జిల్లా ఆర్టీవో డైరెక్టర్ పోషల్ రాజేష్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సంతోష్ కూమార్, రిటైర్డ్ టీచర్ గుంపు బాల్ రాజ్, శెషప్ప, గొడుగు నర్సింలు , కొనంగేరి జనార్ధన్, పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం



- జూనియర్ మేనేజర్ శశి కుమార్

చివ్వేంల,మే 25,మన సాక్షి:

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి.శశి కుమార్ అన్నారు. చివ్వేంల మండల కేంద్రంలో ఇట్టమల్ల అరుణ్ కుమార్ వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటే కార్యక్రమంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు జి. భద్రాచలం, సురేష్,రంగు ముత్యం రాజు ఫిన్లోటక్స్ డ్రిప్ అదికారి అనిల్, పలువురు రైతులు పాలుగోన్నారు..

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జూనియర్ లెక్చరర్లు..!



జగిత్యాల,మే 25,మన సాక్షి:

తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ లకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ నిలుపుదల చేసినందుకు నిరసనగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష విధులకు హాజరైనారు.తమకు న్యాయబద్ధంగా వచ్చేటువంటి వార్షిక ఇంక్రిమెంట్ ను కొందరు ప్రిన్సిపల్స్ అన్యాయంగా నిలిపివేశారు అని జూనియర్ లెక్చరర్లు ఆరోపించారు. తక్షణమే ఇంటర్మీడియట్ ఉన్నత అధికారులు స్పందించి తమకు వార్షిక ఇంక్రిమెంట్ ను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ -711 అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులచే పోర్టబుల్ ఏఐ స్కిన్ డిసీజ్ డిటెక్షన్ సిస్టమ్

మదనపల్లి, మే 25, మన సాక్షి :



మదనపల్లె దగ్గర అంగళ్లులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులు ఎం. సాయి కృష్ణ, జి.సుధీర్, పి. తన్వీరుద్దీన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.మణివన్నన్ ఆధ్వర్యం లో చర్మ వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, వర్గీకరించడం లక్ష్యంగా డీప్ లెర్నింగ్-బేస్డ్ టెలిడెర్మటాలజీ వ్యవస్థను విజయవంతంగా అభివృద్ధి చేశారని కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. చర్మ క్యాన్సర్ ఇతర చర్మసంబంధ రుగ్మతల కేసులలో ముఖ్యంగా నిపుణుల సంరక్షణకు ప్రాప్యత పరిమితంగా ఉన్న పేద, గ్రామీణ ప్రాంతాలలో - ఆందోళనకరమైన పెరుగుదలను గుర్తించి, విద్యార్థి బృందం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత, మల్టీ క్లాస్ చర్మ గాయాల వర్గీకరణ వ్యవస్థను తయారుచేశారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌లను ప్రభావితం చేస్తుందన్నారు.

కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌లు అనేది చిత్రాలు, వీడియోలు వంటి దృశ్య డేటాను విశ్లేషించడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రధానంగా రూపొందించబడిన ఒక ప్రత్యేక రకమైన లోతైన అభ్యాస నమూనా అని, ఇమేజ్ వర్గీకరణ, వస్తువు గుర్తింపు, ముఖ గుర్తింపు, వైద్య చిత్ర విశ్లేషణ వంటి పనులలో సిఎన్ఎన్ లు విస్తృతంగా ఉపయోగించబడుతాయన్నారు.వెబ్ లేదా మొబైల్ ఆధారిత టెలిమెడిసిన్ ఇంటర్‌ఫేస్ ద్వారా సమర్పించబడిన చిత్రాల నుండి చర్మ గాయాలను వర్గీకరించడానికి అభ్యాస పద్ధతులను ఇందులో పొందుపరిచారన్నారు. తద్వారా అనేక రకాల చర్మ పరిస్థితులను ఖచ్చితంగా గుర్తించగలదని, వాటిలో నిరపాయకరమైన నెవి, మెలనోమా, బేసల్ సెల్ కార్సినోమా, స్క్వామస్ సెల్ కార్సినోమా, సెబోర్హెయిక్ కెరాటోసిస్ లు ఉన్నాయిని, ఫ్రేమ్‌వర్క్ ఇమేజ్ ప్రీప్రాసెసింగ్, ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్, వర్గీకరణ, ఫలితాల విజువలైజేషన్ మరియు టెలిమెడిసిన్ కనెక్టివిటీ వంటి కీలక భాగాలను ఏకీకృతం చేస్తుందన్నారు. ఇది రిమోట్ డెర్మటోలాజికల్ డయాగ్నస్టిక్స్ కోసం బలమైన, స్కేలబుల్ పరిష్కారంగా మారుతుందన్నారు. రోగులు మరియు ఆరోగ్య సంరక్షణ కార్మికులు సకాలంలో చర్య తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ వైద్య నిర్ధారణలో పొందుపరిచిన ఏ.ఐ యొక్క పెరుగుతున్న సామర్థ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా, మిట్స్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక నిబద్ధతను కూడా ప్రదర్శిస్తుంది ఆయన అన్నారు. విద్యార్థులను మరియు గైడ్ ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ నాగ శ్వేతా తదితరులు అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా వాడబలిజ సేవా సంఘం 25వ ఆవిర్బావ దినోత్సవం

వెంకటాపురం,మే 24,మన సాక్షి:



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని మండలాల్లో వాడ బలిజ సేవా సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రతి గ్రామం ప్రతి వాడ ప్రతి వీధిలో వాడబలిజ కులస్తు నివసిస్తున్న ప్రతి చోటా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జెండా ఎగరవేసి వాడబలిజ కులస్తుల ఐక్యతను సాటి చెప్పారు వాజేడు మండలం ధర్మవరం గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ చేతుల మీదుగా జెండా ఎగరవేశారు.విఆర్ కే పురం గ్రామంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు చేతుల మీదుగా జెండా ఎగురవేసి వాడబలిజల ఐక్యత వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన మనం 25 సంవత్సరాల క్రితమే మన పెద్దలు ఎంతో కష్టపడి కృషితో పనిచేసి మన సంఘం రిజిస్ట్రేషన్ 2001 వ సంవత్సరం రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ ఇప్పటివరకు 25 సంవత్సరాలు గడిచిన మనం ఇంకా ఎంతో వెనకబడి ఉన్నామని ఇకమీదటైనా మనమందరం ఐక్యతగా కలిసికట్టుగా ప్రభుత్వాలపై పోరాటాలు చేసి మనకు కావాల్సిన హక్కులు మనం రాబట్టుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి చందు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణ య్య, వాజేడు మండల అధ్యక్షులు నాగార్జున, వాజేడు అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, కార్యదర్శి పానెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే బాల నాయక్

చింతపల్లి,మే 25,మన సాక్షి:



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు వెళ్లాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన మడేలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి వారు నమ్ముకున్న దైవం ఉంటాడని. పూర్వికల ఆచార ప్రకారం ఆనాడు నుండి నేటి వరకు నడుచుకోవడమే ప్రస్తుతం మన కర్తవ్యం అని వారు పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు దైవచిందన కలిగి ఉండాలని వారు సూచించారు. సమాజంలో పుట్టిన ప్రతి బిడ్డ జన్మించేటప్పుడు ఏదీ తీసుకురాలేదని, పోయేటప్పుడు కూడా ఏమి తీసుకోలేరని, సమాజంలో మనం చేసిన మంచి పని, చెడు పనులను మాత్రమే నేటి సమాజ ప్రజలు గుర్తిస్తారన్నారు. మనం సమాజంలో బ్రతికి ఉండే అంతవరకు ఇతరులకు అన్యాయం చేయకుండా ఉండాలన్నారు. సమాజం కోసం చేసే ప్రతి పనిని ప్రజలు గుర్తించుకుంటారన్నారు. నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసమే నా జీవిత లక్ష్యం అన్నారు. దైవ సంకల్పంతో చేసే ఏ పని అయినా ముందుకు వెళుతుంది అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పథకాల విషయాలపై క్షుణంగా వివరించారు. సమాజంలో బ్రతికే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అన్ని వసతులు కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి చేర్చే విధంగా అందించడమే నా ధ్యేయం అన్నారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అన్నారు. ప్రజలే 'నా బలం బలగం " వారు సంతోషంగా ఉంటే నేను సంతోషంగా ఉంటాను. వారు అందరూ ముందుండి నన్ను నడిపిస్తున్నారన్నారు. నా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంలోనే నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అది కూడా ఆ భగవంతుడు నాకు కల్పించిన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి, మాజీ జెడ్పిటీసి జటావత్ హరి నాయక్, మాజీ జెడ్పిసి జంగిటి నరసింహా యాదవ్, మాస మంజుల భాస్కర్, రజక సంఘ సభ్యులు, పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపిటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిప్పర్తి,మే 25,మన సాక్షి:

ఆత్మీయ సమ్మేళనం ద్వారా 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు తిప్పర్తి మండలంలోని మామిడాల గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997బి 2002 సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మామిడాల ప్రభుత్వ పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు.

## గ్రామస్థాయి నుంచి జనసేనను బలోపేతం చేయాలి

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్

మదనపల్లి టౌన్, మే 25, మన సాక్షి :



అన్నమయ్య జిల్లాలోని ప్రతి గ్రామంలో జనసేన సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంజి గ్రాండ్ హెూటల్ ఫంక్షన్ హాల్లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతి కార్యకర్తకు పంపించిన సందేశ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మై ఫోర్స్ మహేష్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని గ్రామాల్లో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలు జరపాలన్నారు. త్వరలో రానున్న గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అధిక స్థానాల్లో గెలుపు సాధించేలా ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త వీరమహిళ కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ ఫలాలు ప్రజలందరికీ అందే విధంగా, ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి అందించడంలో జనసైనికులు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమరనారాయణ, జనసేన వీర మహిళలు శోభ, సునీత, భవ్య, మాలతి, నాయకులు రామ్మూర్తి, ఆంజనేయులు, సందీప్ రెడ్డి, అప్సర్ భాష, మనోజ్, నరేష్, దేవేంద్ర, హేమంత్, రతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండల అభివృద్ధిలో తహశీల్దార్ మార్క్..!

## నూతన తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి పునాది

## డిప్యూటీ సీఎం సానుకూల స్పందనతో ప్రజల్లో హర్షాతిరేకం

**ముదిగొండ, మే 25,మన సాక్షి:**



మండల అభివృద్ధికి ఓ కొత్త దారిని తెరిచిన ఘట్టంగా, తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ తీసుకున్న ముందడుగు ప్రశంసించదగినది. గతంలో ఎన్నడూ ఆచరించని విధంగా మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ భూమిని గుర్తించి, సంబంధిత అధికారులను ఆశ్వస్తం చేస్తూ డిప్యూటీ ముఖ్యమంత్రిని సైతం కోరడం ద్వారా అభివృద్ధి మార్గానికి శ్రీకారం చుట్టారు.ముదిగొండ మండలం ఏర్పడినప్పటి నుంచి తహశీల్దార్ కార్యాలయం ప్రత్యేక భవనం లేకుండా ఎంపీడీఓ కార్యాలయం మొదటి అంతస్తులో తాత్కాలికంగా కొనసాగుతుండడం వల్ల, స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ భవనం దశాబ్దాల నాటి కావడంతో సీలింగ్ దెబ్బ తిని వర్షపు నీరు రావడం, దెబ్బతిన్న ఫ్లోరింగ్, పగిలిన పెచ్చు రాళ్లు ఊడి కింద పడటం, సరిగ్గా పనిచేయని విద్యుత్ వ్యవస్థ, ముఖ్యంగా వికలాంగులు వెళ్లేందుకు అనుకూలత లేకపోవడం వంటి సమస్యలు ప్రతిరోజూ ఎదురవుతున్నాయి.ఈ అసౌకర్యాలను స్వయంగా చూసిన తహశీల్దార్ సునీతా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా శాశ్వత భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. ముదిగొండ గ్రామంలోని సర్వే నెం.236లో ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనువుగా సూచిస్తూ, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రతిపాదనలు సమర్పించారు.ఆమె విజ్ఞప్తిని డిప్యూటీ సీఎం ఎంతో గంభీరంగా తీసుకొని తక్షణమే స్పందించడం అభినందనీయమైన విషయం. జిల్లా అధికారులను అంచనా విలువలు వేయించాలని ఆదేశిస్తూ, తదుపరి చర్యలు వేగవంతంగా చేపట్టేలా మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, “మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇది కీలకమైన అడుగు” అని పేర్కొన్నారు.ఇంతవరకు వచ్చిన తహశీల్దార్లలో ఎవరూ భావించని ఈ నిర్మాణ ఆలోచన, సునీతా ఎలిజబెత్ అధ్వర్యంలో నెరవేరుతుండటం ప్రజల్లో గర్వకారణంగా మారింది. సాధారణ పౌరుని సౌకర్యాన్ని గమనించి, చిత్తశుద్ధితో ప్రభుత్వాన్ని మోహింపజేసిన తహశీల్దార్‌ను మండల ప్రజలు మెచ్చుకుంటున్నారు.ఈ పరిణామం, ముదిగొండ మండల అభివృద్ధిలో కీలక మలుపుగా నిలిచే అవకాశం ఉంది. ఒక అధికారిని నియమించినంత మాత్రాన మార్పు రాదు కానీ, ఆ అధికారి యొక్క సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే ఎంతటి మార్పు సాధ్యమవుతుందో తహశీల్దార్ సునీతా ఋజువు చేశారు. ఆమెకు, మరియు సహకారం అందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మండల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ నూతన కార్యాలయం నిర్మాణం పూర్తయిన అనంతరం, ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది కేవలం ఒక భవన నిర్మాణం మాత్రమే కాదు అది ప్రజలకు విశ్వాసాన్ని కలిగించే ఓ ప్రతీకగా నిలవనుంది...

# మహానాడు పండుగను టిడిపి శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

**- రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు**

**రామసముద్రం,మే 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా కడప జిల్లాలో మహానాడు పండుగ జరగడం తెలుగు తమ్ముళ్ల అదృష్టమని మాజీ మంత్రి ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు.జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేటలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తాం,మహానాడులో రాజంపేట తెలుగు తమ్ముళ్లు సత్తా చూపాలి,కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పండుగ 27,28,29, తేదీలలో కడపలో జరిగే మహానాడు ను ప్రతి ఒక్కరు కనీ విని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. ఆదివారం ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపం నందు జరిగిన రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన నియోజవర్గ టిడిపి నాయకుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, అబ్జర్వర్ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం నుంచి దాదాపు 1000 వాహనాల్లో బస్సులు, కార్లు, ఆటోలు, స్కూటర్లలో మహానాడుకు టిడిపి శ్రేణులను, కార్యకర్తలను, మహిళలను ప్రజలను భారీగా తరలించేందుకు సిద్ధమయ్యామని, రాజంపేట నియోజకవర్గం తరుపున మహానాడుకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి తమ సత్తా చాటుతామని, నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులతో పాటు నాయకులు కార్యకర్తలు మహానాడు పండుగలో పాలు పంచుకునేందుకు ప్రతి ఒక్కరిని సిద్ధం చేయాలని ఆయన తెలియజేశారు.రాజంపేట అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం,గత వైకాపా పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని పింఛా ప్రాజెక్టు దెబ్బతిన్న విషయం అధికారులు చెప్పిన అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు తెరవలేదు దీనికి కారణం నాటి పాలకులకు సంబంధించిన వాహనాలు నదిలో ఉండటం వాటిని కాపాడుకోవడానికి అన్నమయ్య గేట్లను ఎత్తలేదన్నారు దాంతో పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు వందలాది మూగజీవాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి ఇంత జరిగిన నాటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ నుంచి అడుగు బయట పెట్టలేదు కానీ నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు బాధితులను ఓదార్చడానికి బురద నీటిలో పర్యటించి బాధితుల కష్టాలు తెలుసుకున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం ఆ ప్రాజెక్టు నిర్మాణానికి తయారుచేసిన ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించి వరద నీటి అంచనా మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారు.రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్న జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వారు తెలియజేశారు. కడప జిల్లాలో మహానాడు జరగడం తో ఇక్కడి తెలుగు తమ్ముళ్లకు చాలా గౌరవంగా ఉంటుందని, ఆ గౌరవాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యకర్త మహానాడులో పాల్గొనాలని జయప్రదం చేయాలని మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజంపేట అబ్జర్వర్ దుర్గాప్రసాద్, ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు,బూత్ ఇన్చార్జులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు .

# యువకుల మధ్య గొడవ ఒకరు మృతి





**దేవరకొండ మే 25 మనసాక్షి :**

నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో శనివారం రాత్రి అంజయ్య కాలనీలో కొందరు యువకులు గొడవకు దిగడంతో కార్తీక్ అనే యువకుడు మృతి చెందడం జరిగింది..దేవరకొండ ఎస్ హెచ్ ఓ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం .. దేవరకొండ పట్టణంలో శనివారం రాత్రి సంజయ్ కాలనీలో కొన్ రెడ్డి అంజయ్య దశ దిన కర్మ కు మహేశ్వరం రంగారెడ్డికి జిల్లాకు చెందిన కోన్ రెడ్డి అంజయ్య మనవడు మానుపాటి కార్తీక్ (17) శనివారం కార్యం రాత్రి 2:00 గంటలకు మానుపాటి కార్తీక్ మరియు అతని బావ చరణ్ లు అంజయ్య కాలనీ లో వున్న ఆంజనేయ స్వామి గుడి వద్దకు వెళ్ళగా అక్కడ అంజయ్య కాలనీ కు చెందిన సంపంగి చిన్న సైదులు (సిద్దు) స్ప్లెండర్ బైక్ పై వచ్చి అక్కడ సదరు కార్తీక్ మరియు సిద్దులు ఫోన్ లో మాట్లాడుకున్న విషయములో గొడవపడగా సదరు సిద్దు, కార్తీక్ ను నానా భూతులు తిడ్తు క్షనికావేశంలో తన వెంట తెచ్చిన బైక్ యొక్క బంపర్ పైపు తీసి కార్తీక్ తల వెనుక బాగములో ఛాతీ పై గట్టిగా కొట్టడంతో కార్తీక్ స్పృహ కోల్పోయి పడిపోగా వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిచగా డాక్టర్లు చూసి ఒస్మానియా హాస్పిటల్ కు రాయగా ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు కార్తీక్ చనిపోయినాడు జరిగింది అని దేవరకొండ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నర్సింహులు తెలిపారు. కార్తీక్ అమ్మమ్మ ముత్తమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగిందన్నారు.

# టి.ఆర్.జి.ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శీను నాయక్..!



**మిర్యాలగూడ,మే 25, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం (టి.ఆర్.జి.ఎస్ ) ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతం కు ముందుకు కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు.అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని,అదే విధంగా ఈ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలి తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి గిరిజన గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగాలని అనేక అంశాలపై అధ్యయనం చేసి గిరిజన ఉద్యమానికి బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,ఆంబోతు వెంకన్న నాయక్, జవహర్ నాయక్,రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్ఐ రమేష్ కుమార్**

**కుల్కచర్ల, మే 25, మన సాక్షి:**





కుల్కచర్ల మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం ప్రకారం బొమ్మిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సీజ్ చేయడం జరిగిందని స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి ట్రాక్టర్,దండు రామకృష్ణ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఇరువురి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి అక్రమంగా అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుర్రంపోడు,మే 25,మన సాక్షి:**



గుర్రంపోడు మండలకేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి బాల్య స్మృతులను నెమరు వేసుకుని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహ రెడ్డి,రావుల వెంకట నారాయణ గౌడ్,పన్నాల గోపాల్, మల్లేశం,పూర్వ విద్యార్థులు వెంకట్ రెడ్డి,రేపాక కోటేష్,శివరాజ్, జగపతిబాబు, గాసిరాం,జానీ పాషా,కంచర్ల భవాని,రాజేశ్వరి, దామ కవిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ నిర్లక్ష్యం..వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్యాపేట రూరల్,మే 25,మన సాక్షి:**



విద్యుత్ లైన్ మెన్ నిర్లక్ష్యంతో సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన చిత్తలూరి లింగయ్య తీవ్ర గాయలైనట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం పిల్లలమర్రి లైన్ మెన్ శ్రీనివాస్, గాంధీనగర్ అసిస్టెంట్ లైన్ మెన్ సంతోష్ సూచన మేరకు రైతు కేశవరెడ్డికి కరెంట్ రావడం లేదని చెప్పడంతో పని చేసేందుకు వెళ్లినట్లు తెలిపారు. ఎల్ సి తీసుకున్నామని చెప్పడంతో స్తంభం ఎక్కగా విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయలపాలైనట్లు చెప్పారు. గాయాలపాలైన లింగయ్యను హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. తన తండ్రి ప్రమాదానికి కారణమైన లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్ లపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని లింగయ్య కుమారుడు సతీష్ తెలిపారు.

# పేరుకుపోయిన ఫీజు బకాయిలు..!

**- ఆర్థిక ఊబిలో ఇంజనీరింగ్ కళాశాలలు**

**మదనపల్లె, మే 25, మన సాక్షి:**



ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలల నిర్వహణ మోయలేని భారంగా మారిందని ఏపీ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోషియేషన్ (ఏపీపీఈసీఎంఏ) (అపెక్మా) రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరింది. సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలు అవస్థలకు గురువుతున్నాయని అపెక్మా రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి విద్యా సాగర్ తెలిపారు. అలాగే త్వరలో జరగనున్న ఇంజినీరింగ్ అడ్మిషన్స్ ప్రక్రియను కూడా ప్రారంభించాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంతో పాటు గతంలో ఉన్న పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలన్నారు. పెండింగ్ బకాయిలతో కళాశాలల నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. జీత భత్యాల చెల్లింపులకు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకు రుణాలు లభించడం సైతం గగనంగా మారిందన్నారు. ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించాలని కోరారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులను ఖరారు చేయాలన్నారు. అడ్మిషన్ల ప్రక్రియను త్వరగా మొదలు పెట్టాలని కోరారు. ముఖ్యంగా పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆర్థిక సంక్షోభం నుండి కళాశాలలను గట్టెక్కించాలని కోరారు.

# నేనున్నా... అధైర్య పడకండి

**మూగజీవాలు కోల్పోయిన రైతులకు అండగా మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, మే 25, మన సాక్షి :**



నేనున్నానని... అధైర్య పడకండని.. 75 మూగజీవాలు కోల్పోయిన రైతులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.. ఆదివారం మధ్యాహ్నం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరె కోడు గ్రామంలో కొందరి రైతులకు చెందిన సుమారు 75మేకలు మృత్యువాత పడ్డాయి.. మేతకు వెళ్లిన మేకలు మృత్యువాత పడడంతో రైతుల ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.. దీంతో స్థానిక గిరిజన రైతులు కన్నీరు మున్నీరయ్యారు.. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ తదితరులు రైతులను ఓదార్చి మూగజీవాల ఘటనను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ హాయం రఘురాం రెడ్డి తక్షణమే రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఫోన్ ద్వారా రైతులకు హామీ ఇచ్చారు.


# సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలి



**దామరచర్ల, మే 25, మన సాక్షి:**

దామరచర్ల మండలంలోని వాడపల్లి జడ్.పి.హెచ్.ఎస్ నందు 2017-2018వ సంవత్సరంలో విద్యను అభ్యసించిన విద్యార్థులు 7 సంవత్సరాల తర్వాత వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, రాధిక మాట్లాడుతూ సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని విద్యార్థులు మంచి మార్గంలో నడిచినప్పుడే గురువులకు గర్వకారణం అని విద్యార్థుల ద్వారా నే గురువులకు గుర్తింపు వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ఆడెపు శాంతకుమారి, సరోజ, కర్నాటి రాం రెడ్డి భైరం శేఖర్ రజబలి నాగలక్ష్మి పూర్వ విద్యార్థులు దుర్గా రావు, త్రివేణి, మధుమతి, శ్రీనివాస్, దినేష్, నితిన్,నాగ సైదులు, నరేష్, స్వప్న, పావని, సమీనా, బడేసాబ్, సాజీదా, కిరణ్,అంజలి, శ్రావణ్, రామలింగం, నవీన్,వేణు, ఉమ, శివ నాగ లక్ష్మి నరేష్, శివరామకృష్ణ, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఛాన్స్ కొట్టేసిన కన్నడ బ్యూటీ



ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా ఎక్కువైంది. గతంలో మలయాళ బ్యూటీలు హల్‌చల్ చేయగా ఇప్పుడు కన్నడ హీరోయిన్ల వెంట పడుతున్నారు మన తెలుగు దర్శక నిర్మాతలు. రష్మిక మందానా, ఆషికా రంగనాథ్, శ్రద్ధా శ్రీనాథ్, నభా నటేష్.. ఇలా చాలామంది కన్నడ హీరోయిన్లు టాలీవుడ్‌లో క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఈ లిస్టులో 'సప్త సాగరాలు దాటి' మూవీతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసిన రుక్మిణీ వసంత్ చేరింది. ఎన్టీఆర్-నీల్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన ఈ బ్యూటీకి మరో అద్భుత ఆఫర్ తలుపు తట్టినట్లు వార్తలొస్తున్నాయి.

ప్రస్తుతం 'ది రాజా సాబ్', ' ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ త్వరలోనే సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' యూనిట్‌లో జాయిన్ కానున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న సందీప్ వంగా .. నటీనటుల సెలక్షన్లో బిజీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ సరసన నటించే హీరోయిన్ కోసం వెతుకుతున్నాడు. పాన్ ఇండియా చిత్రం కావడంతో ఇందులో దీపికా పదుకొణేని తీసుకోవాలని అనుకున్నాడట సందీప్ వంగా. 'కల్కి' మూవీలో వీరిద్దరు కలిసి నటించడం, దీపికాకు నేషనల్ వైడ్ క్రేజ్ ఉండటంతో అమె అయితేనే బాగుంటుందని అనుకున్నాడట. అయితే దీపిక ఏకంగా రూ.40 కోట్ల రెమ్యునరేషన్ అడగటంతో నిర్మాతలకు కళ్లు బైర్లు కమ్మాయట. వారు రూ.20 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడినా ఆమె ఒప్పుకోలేదట. దీంతో చిర్రెత్తుకొచ్చిన వంగా.. ఆమెని ప్రాజెక్టు నుంచి తప్పించినట్లు వార్తలొచ్చాయి. అయితే రెమ్యునరేషన్ విషయంలో తేడాలు రావడంతో ఈ ప్రాజెక్టు నుంచి బాలీవుడ్ నటులు తప్పుకోవడం ఇదే తొలిసారి కాదు. గతంలో సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ కూడా పారితోషికం విషయంలో విభేధాలు రావడంతో తప్పుకున్నారని ప్రచారం జరిగింది.

ఈ క్రమంలోనే హీరోయిన్‌గా దీపికా పదుకొణె ప్లేస్‌లో రుక్మిణి వసంత్‌ని తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నారట. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిగాయని.. అధికారిక ప్రకటన త్వరలో రానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ వార్త ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది. రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో తెరకెక్కుతోన్న చిత్రంలో (టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది) నటిస్తోంది. అంతేకాకుండా మరిన్ని తెలుగు చిత్రాల్లో ఆమెకు ఆఫర్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ సరసన 'స్పిరిట్'లో ఆమెకు అవకాశం రానున్నట్లు వార్తలొస్తున్నాయి ఇదే గనుక జరిగితే ఆమె త్వరలోనే టాలీవుడ్లో టాప్ హీరోయిన్‌గా అవతరించడం ఖాయంగా కనిపిస్తోంది.



## వంద రోజులు ఆడిన బొమ్మ.. అయినా హర్ట్ అయిన చిరు..

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అల్లుడా మజాకా' సినిమా 1995లో భారీ విజయాన్ని అందుకున్నా, అప్పట్లో తీవ్ర వివాదాల్లో కూడా చిక్కుకుంది. కొన్ని సన్నివేశాలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తాయి. సెన్సార్ బోర్డు జోక్యంతో వివాదం సద్దుమణిగినా, మహిళల నుంచి విమర్శలు రావడం వల్ల చిరంజీవి మానసికంగా కాస్త నిరుత్సాహపడ్డారని చెబుతుంటారు. అయినా సినిమా మంచి కలెక్షన్లు రాబట్టింది. చిరంజీవి, బ్రహ్మానందం మధ్య వచ్చే కామెడీ, కోటి సంగీతం, హీరోయిన్ల అందాలు ఈ చిత్రానికి హైలైట్ అయ్యాయి.

సినీ ఇండస్ట్రీకి వివాదాలు కొత్తేమీ కాదు. ఫలానా సినిమాలో తమ వర్గాన్ని, మతాన్ని కించపరిచేలా సీన్లు ఉన్నాయంటూ తరుచూ వివాదాలు రావడం చూస్తూనే ఉంటాం. దీనికి నిర్మాతలు క్షమాపణలు చెప్పడమో, లేక సీన్లను తొలగించడమో జరుగుతూనే ఉంటాయి. అయితే మెగాస్టార్ చిరంజీవి నటించిన ఓ సినిమా కూడా ఇలాగే వివాదాల్లో చిక్కుకుంది. ఆ సినిమాలోని కొన్ని సీన్లపై ఎన్నో విమర్శలు, అభ్యంతరాలు వచ్చాయి. అయినప్పటికీ అక్కడున్నది మెగాస్టార్ చిరంజీవి. వివాదాన్నే విజయ సోపానంగా మార్చుకున్న ఆయన ఈ సినిమాతో బ్లాక్‌బస్టర్ కొట్టారు. ఈ మూవీయే 'అల్లడా మజాకా'.

జంధ్యాల వారసుడిగా తెలుగు తెరపై కామెడీ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు ఈవీవీ సత్యనారాయణ. ఆయన డైరెక్షన్లో చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'అల్లుడా మజాకా' 1995, ఫిబ్రవరి 25న విడుదలైంది. దీనికి కె. దేవీ వరప్రసాద్ నిర్మాత. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే వచ్చే 'మా ఊరి దేవుడు అందాల రాముడు' అంటూ సాగే రాములోరి పాట బాగా హిట్ అయింది. సినిమా వచ్చి దాదాపు 30 ఏళ్లు దాటుతున్నా ఇప్పటికే గ్రామాల్లో రామాయాల వద్ద ఈ పాట ప్లే చేస్తూనే ఉంటారు. అయితే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సిస్టర్ సెంటిమెంటుతో తెరకెక్కిన ఈ మూవీలో కొన్ని సీన్లపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

హీరోయిన్లు రమ్యకృష్ణ, రంభ, హీరో చిరంజీవి మధ్య వచ్చే కొన్ని సీన్లు, అలాగే ఇద్దరు కూతుళ్లు, వాళ్ల తల్లిని గదిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు క్రియేట్ చేసి సన్నివేశంపై మహిళా సంఘాలు మండిపడ్డాయి. చిరంజీవి సినిమాలో ఇంత జుగుప్సాకరమైన సీన్లు ఊహించలేకపోయామని మహిళలు విమర్శించారు. ఆ సీన్లను తొలగించకపోయే సినిమా ఆపేస్తామని హెచ్చరికలు జారీచేశారు. మరోవైపు ఈ సినిమాపై రివ్యూ రాసిన సీనియర్ జర్నలిస్ట్ గుడిపూడి శ్రీహరిపై చిరంజీవి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రివ్యూలో ఏ పొరపాటూ లేదని తరువాత సినీజనమే అంగీకరించారు. చివరికి సెన్సార్ బోర్డు జోక్యంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఎన్ని వివాదాలు వచ్చినా 'అల్లుడా మజాకా' చిత్రం విజయాన్ని ఎవరూ ఆపలేక పోయారు. ఆ ఏడాది రిలీజైన సినిమాల్లో టాప్ కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది ఈ మూవీ.


చెల్లికి అన్యాయం చేసిన వారిపై హీరో ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడన్న కథతో 'అల్లుడా మజాకా' తెరకెక్కింది. పోసాని కృష్ణమురళి రాసిన కథకి ఈవీవీ సత్యనారాయణ తనదైన మసాలాలు తగిలించి వినోదాత్మకంగా తెరకెక్కించారు. ఇందులో చిరంజీవి, బ్రహ్మానందం మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తాయి. చిరంజీవితో మారువేషాలు వేయించిన ఈవీవీ.. బ్రహ్మానందంతో ఏకంగా ఆడవేషం వేసించారు. మిస్ డకోటా అంటూ బ్రహ్మీ చేసే అల్లరి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. అత్తగా లక్ష్మి, ఆమె కూతుళ్లుగా రమ్యకృష్ణ, రంభ.. చిరంజీవితో పోటీపడి నటించారు. కోటి స్వరాలు సంగీత ప్రియులకు బాగా నచ్చేశాయి. ఇక ఇద్దరు హీరోయిన్లతో మెగాస్టార్ వేసిన స్టెప్పులైతే అల్టిమేట్ అనే చెప్పాలి. ఈ సినిమా 20 సెంటర్లలో శత దినోత్సవం జరుపుకున్న ప్పటికీ చిరంజీవికి సంతోషం ఇవ్వలేదట. కెరీర్లో తొలిసారి మహిళా ప్రేక్షకులు తన సినిమాని విమర్శించడటం ఆయన్ని బాగా హర్ట్ చేసిందట. అందుకే తనకు బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినప్పటికీ మళ్లీ ఈవీవీ సత్యనారాయణతో పనిచేసేందుకు చిరంజీవి ఇష్టపడలేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతుంటాయి.

# 'మన్మథుడు' సీన్ కాపీ..

ఈ రోజుల్లో సినిమా సీన్లు, ట్యూన్లు కాపీ కొట్టడం సర్వసాధారణంగా మారిపోయింది. గతంలోనూ మన డైరెక్టర్లు హాలీవుడ్ చిత్రాల నుంచి సీన్లు కాపీ కొట్టేసి వాటిని మన నేటివిటీకి తగినట్లుగా మార్చి తీసేశారు. అప్పట్లో ఇంత టెక్నాలజీ, సోషల్‌మీడియా లేకపోవడంతో అవి కాపీ సీన్లని ప్రేక్షకులు కనిపెట్టలేకపోయేవారు. సీనియర్ ఎన్టీఆర్ తరం నుంచి జూనియర్ ఎన్టీఆర్ తరం వరకు చాలా సీన్లు, పాటల ట్యూన్లు ఇలా ఎన్నో కాపీ కొట్టి తీసినవే. చివరికి దర్శక ధీరుడని ప్రశంసలు అందుకు తెలుగు సినిమా ఖ్యాతిని ఆస్కార్ వరకు తీసుకెళ్లిన రాజమౌళికి కూడా కాపీ మాస్టర్ అనే అపవాదు తప్పలేదు.

'విక్రమార్కుడు' సినిమాలో విలన్ కొడుకుని హీరో చాకచక్యంగా చంపే సీన్ హైలెట్ అయిన సంగతి తెలిసిందే. రాజమౌళి టేకింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. అయితే ఆ తర్వాత ఆ సీన్ కాపీ కొట్టారని తెలిసి ప్రేక్షకులు రాజమౌళిని ట్రోల్ చేశారు. 2002లో విజయశాంతి ప్రధానపాత్రలో వచ్చిన 'శాంభవి ఐపీఎస్' చిత్రంలో ఈ సీన్ ఉంటుంది. 2006లో వచ్చిన 'విక్రమార్కుడు'లో ఆ సీన్‌ని మక్కీకి మక్కీ కాపీ కొట్టేశారు రాజమౌళి. ఒక్క రాజమౌళియే కాదు తెలుగులో టాప్ డైరెక్టర్లుగా కొనసాగుతున్న చాలామందిపై ఈ ఆరోపణలు ఉన్నాయి. మాటల మాంత్రికుడిగా పేరొందిన అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇందుకు మినహాయింపు కాదు. ఆయన రచయితగా పనిచేసిన సినిమాలు, దర్శకుడిగా తీసిన సినిమాల్లో చాలా సీన్లను కాపీ కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాంటిదే తాజాగా ఒక వీడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

దర్శకుడు కాకముందు మాటల రచయితగా త్రివిక్రమ్ శ్రీనివాస్ చాలా సినిమాలకు పనిచేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా డైరెక్టర్ కె.విజయభాస్కర్, త్రివిక్రమ్ జోడీ సూపర్‌హిట్‌గా నిలిచింది. స్వయంవరం, నిన్నే ప్రేమిస్తా, నువ్వే కావాలి, చిరునవ్వుతో, నువ్వు నాకు నచ్చావ్, వాసు, మన్మథుడు, మల్లీశ్వరి, జైచిరంజీవా, తీన్ మార్, భీమ్లా నాయక్ చిత్రాలకు ఆయన కథ, మాటలు అందజేశారు. 2002లో వచ్చిన 'మన్మథుడు' చిత్రంలో ఆయన రాసిన మాటలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. మాటల్లోని హాస్యం, చమత్కారం, సున్నితమైన భావోద్వేగాలు త్రివిక్రమ్‌ని రచయితగా పదిమెట్లు పైకి ఎక్కించాయి.



ఇందులో అక్కినేని నాగార్జున, అన్షు, సోనాలి బింద్రే మధ్య వచ్చే సన్నివేశాలు, పారిస్‌లో బ్రహ్మానందంతో వచ్చే సీన్లు సినిమా విజయానికి కారణమయ్యాయి. ఆడోళ్లని విపరీతంగా ద్వేషించే నాగార్జున ఓ సీన్‌లో సోనాలీని గట్టిగా తిడితే ఆమె తనికెళ్ల భరణి వద్దకెళ్లి ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు చెబుతుంది. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడు మీరు చూస్తున్న అభి.. అభి కాదమ్మా వాడు వేరు.. వాడి కోపం ప్రళయం, వాడి ప్రేమ సముద్రం, వాడి జాలి వర్షం' అంటూ చెప్పే డైలాగ్ ప్రేక్షకుల చేత కంటతడి పెట్టిస్తుంది. ఆ సీన్ చూసిన వారంతా త్రివిక్రమ్ భలేగా రాశాడురా అన్నారు. అయితే ఆ సీన్ కూడా కాపీయేనంటూ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ వైరల్ అవుతోంది.

మురళీ మోహన్, జయచిత్ర హీరో హీరోయిన్లుగా, గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రధాన పాత్రల్లో 1977లో వచ్చిన మూవీ 'కల్పన'. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం హిందీ మూవీ 'అనామికా'కి తెలుగు రీమేక్. ఇందులో తనని భర్త(మరళీమోహన్) నిర్లక్ష్యం చేస్తున్నాడని జయచిత్ర ఏడుస్తుంటే హీరో తండ్రి అయిన గుమ్మడి వచ్చి ఆమెను ఓదారుస్తాడు. హీరో అలా ఎందుకు ప్రవర్తిస్తునాడో చెప్పే సన్నివేశం సరిగ్గా మన్మథుడులోని సీన్‌లాగే ఉంది. త్రివిక్రమ్ స్టైల్‌లో కాకపోయినా డైలాగులు కాస్త ఇంచుమించు అలాగే ఉన్నాయి. అందుకే 'కల్పన' సినిమాలోని సీన్‌ని గురూజీ కాపీ కొట్టి 'మన్మథుడు'లో వాడేశాడని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.



# దసరా రేసులో 'ఓజీ'..

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తోన్న తాజా చిత్రం 'అఖండ 2'. గతంలో వచ్చిన 'అఖండ' మూవీకి ఇది సీక్వెల్.వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటివరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ చిత్రాలు ఒకదానికి మించి మరొకటి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. 'అఖండ 2'ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తుండగా.. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ '5న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అఫిషియల్‌గా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే షూటింగ్ శరవేగంగా చేస్తున్నాడు డైరెక్టర్ బోయపాటి శ్రీను. అయితే తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం 'అఖండ 2' సెప్టెంబర్ 25న రావడం లేదట. షూటింగ్ పార్ట్ ఇంకా పెండింగ్ ఉండటం, గ్రాఫిక్ వర్క్‌కి చాలా టైమ్ పట్టే అవకాశం ఉండటంతో రిలీజ్ వాయిదా వేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారట. ఇలాంటి వార్త గతంలోనూ వచ్చినప్పటికీ మొన్న బోయపాటి శ్రీను బర్త్‌డే( ఏప్రిల్ 25) సందర్భంగా మేకర్స్ ఆ అనుమానాలకి చెక్ పెట్టేశారు. అయితే తాజాగా రిలీజ్ వాయిదా అనే ప్రచారం మళ్లీ ఊపందుకుంది. అయితే 'అఖండ 2' వెనక్కి వెళ్తే ఆ ప్లేస్‌ని 'ఓజీ' రీప్లేస్ చేసేందుకు సిద్ధంగా ఉందట. పవన్ కళ్యాణ్ హీరోగా, సుజీత్ డైరెక్షన్లో వస్తోన్న పీరియడ్ గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఇందులో పవన్ ఒక పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్ అయితే ఈ కంటెంట్ తో ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది.



## మహేశ్‌ని అనుకుంటే తరుణ్ చేతుల్లోకి వెళ్లింది..

చాలా సందర్భాల్లో రచయితలు, దర్శకులు ఒక హీరోని ఊహించుకుని కథ రాసుకోవడం.. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ కథ వేరే హీరో చేతుల్లోకి వెళ్లడం చూస్తూనే ఉంటారు. అలా అగ్ర హీరోల నుంచి కుర్ర హీరోల దాకా ఎన్నో సంఘటనలు జరిగాయి. లవర్‌బాయ్‌గా అమ్మాయిల మనసుల్లో చోటు సంపాదించుకున్న తరుణ్ కెరీర్లోనే బిగ్గెస్ హిట్ అయిన 'నువ్వేకావాలి' చిత్రం ముందుగా సుమంత్ దగ్గరికి వెళ్లింది. అయితే ఆయన వేరే కారణాలతో తప్పుకోవడంతో తరుణ్‌కి ఆ అవకాశం దక్కింది. అలాగే మరో హీరో కూడా తరుణ్‌కి ఓ హిట్టును అందించారు. ఆయనెవరో కాదు సూపర్‌స్టార్ మహేశ్‌బాబు.

యనమదల కాశీ విశ్వనాథ్ నటుడిగానే చాలామందికి తెలుసు కానీ ఆయన కొన్ని సినిమాలకు దర్శకత్వం కూడా వహించారని చాలా కొద్దిమందికే తెలుసు. సుమారు 25 సినిమాలకు పైగా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన 'నువ్వులేక నేనులేను' చిత్రానికి తొలిసారి డైరెక్షన్ చేశారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్‌రామ్ డెబ్యూ మూవీ 'తొలి చూపులోనే' చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు వహించారు. రవిబాబు డైరెక్షన్లో వచ్చిన 'నచ్చావులే' మూవీతో నటుడిగా మారిన ఆయన ఆ తర్వాత 40కి పైగా చిత్రాల్లో నటించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడే మంచి లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషన్లతో కూడిన ఓ స్టోరీని రాసుకున్నారు. దాన్ని సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్‌బాబుకు వినిపించగా ఆయన మహేశ్‌బాబుతో చేద్దామని అన్నారట. అయితే కాశీ విశ్వనాథ్ అందుకు ఒప్పుకోలేదట. ఆ సినిమాయే 'నువ్వులేక నేనులేను'.

'మహేశ్‌బాబు స్టార్ హీరో కావడంతో ఆయనతో సినిమా చేసేందుకు ఎంతో మంది దర్శక నిర్మాతలు లైన్లో ఉంటారు. అందువల్ల ఆయన డేట్స్ దొరకడం కష్టం. డైరెక్టర్‌గా ఇప్పటికే నాకు చాలా ఆలస్యమైంది. నా స్టోరీకి తరుణ్ కరెక్ట్‌గా సెట్ అవుతాడు. పైగా యూత్ హీరో కావడం, అప్పటికే 'నువ్వే కావాలి'తో మంచి హిట్టు అందుకున్నాడు' అని ఆయన సురేష్‌బాబుకు నచ్చజెప్పారట. ఆయన కూడా సరే అనడంతో తరుణ్, ఆర్తి అగర్వాల్ జంటగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ విషయాలను గతంలో కాశీ విశ్వనాథ్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. 2002 జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను అలరించింది. తరుణ్- ఆర్తి అగర్వాల్ చూడముచ్చటగా ఉందని తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అలాగే ఆర్పీ పట్నాయక్ మ్యూజిక్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలా మహేశ్‌బాబు చేయాల్సిన సినిమా తరుణ్ చేతుల్లోకి వెళ్లి బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టింది.



# థగ్ లైఫ్ ఈవెంట్‌లో రచ్చ..



సోషల్ మీడియా ప్రభావం యువత మీద ఎంత ఉందన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సోషల్ మీడియాలో మీమ్స్, రీల్స్, ట్రోల్స్‌తోనే కాలం గడిపే వాళ్లు చాలా మంది ఉన్నారు. మీమర్స్ వేసే మీమ్స్‌తో నవ్వి నవ్వి పొట్ట చెక్కలవుతుంటాయి. ఇక మీమ్స్, ట్రోల్స్ పాజిటివ్‌గా ఉంటాయి.. కొన్ని సార్లు విమర్శించేలా నెగెటివ్ ధోరణిలోనూ ఉంటాయి. ఒకప్పటి సినిమాలు, పాత సన్నివేశాలన్నీ కూడా ఈ మీమ్స్ వల్ల ట్రెండింగ్‌లోకి వస్తుంటాయి.

ముఖ్యంగా తెలుగు వారికి మీమ్స్, ట్రోల్స్ అంటే గుర్తుకు వచ్చేది బ్రహ్మానందం. ఈ మధ్య అయితే నాజర్ డైలాగ్స్ ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. బాద్ షాలో పద్మనాభ సింహా అనే డైలాగ్, బాహుబలిలో నా కొడుకు అంటూ చెప్పే డైలాగ్స్‌ను మీమర్స్, ట్రోలర్లు ఎక్కువగా వాడుతున్నారు. దీంతో నాజర్ నిత్యం ట్రెండింగ్‌లోనే ఉంటున్నాడు. ఇక థగ్ లైఫ్ ఈవెంట్‌లో నాజర్ కనిపించిన ప్రతీ సారి ఆడియెన్స్ నుంచి అవే డైలాగ్స్ రిపీటెడ్‌గా వినిపించాయి.

స్టేజ్ మీద ఎక్కి నాజర్ మైక్ పట్టుకున్నా కూడా ఆడియెన్స్ నుంచి పద్మనాభ సింహా, నా కొడుకు అంటూ డైలాగ్స్ వినిపిస్తూనే వచ్చాయి. ఇక చివరకు ఇది తప్పేలా లేదన్నట్టుగా నాజర్ సైతం స్టేజ్ మీద ఆ డైలాగ్స్‌ను చెప్పి ఆడియెన్స్‌లో మరింత ఉత్సాహాన్ని పెంచేశాడు. ఇక నాజర్ ఈ ఈవెంట్‌లో మాట్లాడిన మాటలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి.

'నాయగన్ చిత్రంలో పని చేయాలని అప్పట్లో ఇండస్ట్రీలోని వారంతా అనుకున్నారు. అందులో నేను కూడా ఒకడ్ని. అందరూ వెళ్లి మణిరత్నం గారి వద్ద రిక్వెస్టులు పెట్టుకునే వారు. ఒక్క షాట్, ఒక్క సీన్ అయినా పర్లేదు అని అనుకుంటూ ఉండేవారు. నేను కూడా వెళ్లి అడిగాను.. కానీ నాకు పిలుపు రాలేదు.. చివరి షెడ్యూల్ జరుగుతోంది.. సినిమా అయిపోవచ్చింది.. ఇక ఛాన్స్ మిస్ అయినట్టే అనుకున్నాను.. అప్పుడు నాకు పిలుపు వచ్చింది. అప్పట్లో నేను చాలా బక్కగా ఉండేవాడ్ని. మణిరత్నం గారు పిలిచారు కదా అని నేను సెట్‌కు వెళ్లాను..పైకి కిందకు నన్ను చూశారు.. పోలీస్ డ్రెస్ వేసుకుని రా అని అన్నారు.. అక్కడే జూ. ఆర్టిస్ట్ కోసం రెడీ చేసిన డ్రెస్ వేసుకున్నాను.. అది చాలా లూజుగా ఉంది.. సరే రేపు రండి అన్నారు.. నాకోసం మళ్లీ ఓ డ్రెస్ కుట్టించారు.. అదే వేసుకుని మణిరత్నం గారికి కనిపిస్తే.. హా.. ఓకే అని అన్నారు.. అలా నాయగన్‌లోకి నేను వచ్చాను.. మళ్లీ ఇప్పుడు మణిరత్నం, కమల్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు. ఇక ఈ ఈవెంట్‌లో కమల్ హాసన్ మాటలు, మణిరత్నం చెప్పిన విషయాలు, సుహాసినీ ఫన్నీ స్పీచ్ బాగానే వైరల్ అవుతున్నాయి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.